# నా భాషా వ్యాసాలు



డా॥ వెలిచాల కొండలరావు

# నా భాషా వ్యాసాలు

డా॥ వెల్చాల కొండలరావు

# Naa Bhasha Vyasalu

*By*

**Dr. KONDAL RAO VELCHALA**

*Published by*

**Vishwanatha Shitya Peetam's**
**SISTER NIVEDITA FOUNDATION PUBLICATIONS**
11-4-654/3, Near Niloufer Hospital, Red Hills, Hyderabad - 500 004.
Phone: 23396358; 9848195959, e-mail : vkrao@sncps.com

First Edition 2013

**© Dr. V. Kondal Rao**

Rs. 125/-

*Copies can be had from*
All Leading Booksellers in India and from the Foundation

Printed at :
Vani Printing Press
Kukatpally, Hyderabad - 72
Cell : 9505802225

# "ఎడ్లు బాడుగకిచ్చి చేపాలుకు పోతున్న" తెలుగువాడు
# (నా భాషా వ్యాసాలు)

- ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి

"మానవుడు కొత్తగా కనిపెట్టిన వాటినుండి కొత్త భాష పుడుతుంది. దేశంలోని విజ్ఞాన మెంత సరికొత్తదయితే భాష అంత సరికొత్త దవుతుంది" (పుట 122)

"గుత్తాధిపత్యం సంపదకే కాదు జ్ఞానానికి కూడా వర్తిస్తుంది" (పుట32)

"భాషా పాలసీ, విద్యాబోధన పాలసీ ఈ దేశంలో అన్ని పాలసీల లాగే ఒక రాజకీయ పాలసీగా, ఓటు బ్యాంకు పాలసీగా రూపొందబడడం మన దురదృష్టం" (పుట 99)

"భాష బాగుగా రావాలంటే మామూలు భాషతో పాటు విషయ పరమైన పరిభాష కూడా పుష్కలంగా నేర్చుకోవలసి ఉంటుందునది (పుట113).

ఈ ఉల్లేఖనలు డా॥ వెల్చాల కొండలరావు 'వ్యాసాలు (భాష)' లోనివి. ఇప్పటి తెలుగు భాష స్థితిగతులకు అద్దం పట్టేవి, అన్వయించదగ్గవి.

ప్రాచీన మధ్యయుగాల్లోని తెలుగుభాష వాడుక అవసరాలు పరిమితం. రోజువారీ వ్యవహారానికీ, జానపద వాఙ్మయానికీ, శాసనాలకూ, కవిత్వ రంగానికీప్రధానంగా కేంద్రకంగా ఉండేవి. ఇప్పటి వైజ్ఞానిక సాంకేతిక ప్రగతి కారణంగా, భాషను వాడుకునే రంగాలూ విస్తృత మయ్యాయి. అవసరాలూ పెరిగాయి. తెలుగు భాషను మేదోవికసన సాధంనగా, పెరిగిన సంవేదనలూ, భావాల అభివ్యక్తి సాధనంగా, సమాజం మార్పుకు దోహదం చేసే పరికరంగా తెలుగును అభివృద్ధి పరచవలసిన కొత్త సందర్భం ఏర్పడింది. ఈ సందర్భంలో తెలుగు మీద రెండు రకాల ఒత్తిడులు పడ్డాయి. మొదటిది ఇంగ్లీషు 'గుత్తాధిపత్యం', రెండవది ఆధిపత్యానికి ధీటుగా అన్ని విషయాలనూ తెలుగులోకి తేగలుగుతూ తెలుగును ఒక సమర్థమైన వ్యక్తీకరణ సాధనంగా అభివృద్ధి పరచలేని స్థితిలో మన భాషా విధానాలూ, మన పరిపాలనా పద్ధతులూ, మన బోధనా వ్యూహాలూ వుండడం.

తెలుగు భాషను భాషగానైనా కాపాడడానికి డా॥ వెల్చాల కొండలరావు పదకొండు సూచనలు చేసారు. ఒడి భాష, బడిభాష, ఏరకంగా వుంటే బాగుంటుందోనని సూచనలు చేశారు. ఇటీవల 'సక్సెస్ స్కీం' (Scheme for Universalization of Access and Improvement of Quality Education of Secondary Stage) లోని అవకతవకలను ఎండగట్టారు. ఈ పుస్తకంలోని 25 వ్యాసాల్లో ఒకటి రెండు వ్యాసాలు తప్ప మిగతావన్నీ తెలుగుభాష అమలు తీరుతెన్నులనూ, ఉనికినీ చర్చించినవే!

తెలుగు భాషాభివృద్ధికి ఈ వ్యాసాల్లో ఆలోచించదగ్గ కొన్ని ప్రతిపాదనలు కనిపిస్తాయి.

ఆ ప్రతిపాదనల్లో ముఖ్యమైనవి : అభివ్యక్తి కౌశలాలను పెంచే దిశగా తీసుకోవలసిన చర్యలు; సాంకేతిక వైజ్ఞానిక రంగాల్లోని జ్ఞానాన్ని తెలుగుకు అనువర్తించే దిశగా తగిన పరిభాషనూ కొత్తగా కల్పించుకోవడం. అనువాదాల ప్రాముఖ్యాన్ని మరింతగా గుర్తించడం, సుబోధకమైన శైలుల వాడకాన్ని ప్రోత్సహించడం. బోధనలో కొండలరావు మిశ్రమ విద్యా బోధన పద్ధతిని సూచించారు. తెలుగు ఇంగ్లీషు బోధనలో రెంటినీ సమంగా వాడుకునే పద్ధతి ఇది. ఈ మిశ్రమ బోధనా విధానం మరింత లోతుగా చర్చించవలసిన విషయం. ఒక కార్యాచరణ ప్రణాళికను సమర్థంగా రూపొందించవలసిన విషయం కూడా.

ఈ పుస్తకంలోని 'ఒక భాష బోధనాభాష కాకుండా పరిపాలనా భాష కాగలదా?' అనే వ్యాసంలో ఆరు ప్రశ్నలు వేసారు. వాటికి సమాధానాలు చెప్పుకోవాలి అని కూడా అన్నారు. వారు వేసిన ప్రశ్నల్లో కీలకంగా మన ముందు వున్నవి రెండు. అవి : ఒకటి, ఇప్పుడు తెలుగును పరిపాలనాభాషగా అన్ని విధాలా, అన్ని రంగాలలో అంతటా అమలు చేస్తున్నారా? చేయాలి కదా మరి? ఎందుకు చేయడంలేదు? రెండు, తెలుగును బోధనాభాషగా ప్రవేశపెట్టకుండా అలా అభివృద్ధి చేయకుండా దానిని అన్ని అవసరాలకు పరిపాలనా భాషగా అమలు చేయవచ్చా?" మిగతా నాలుగు ప్రశ్నలూ ఇంగ్లీషు భాషను నేర్చుకుంటున్న విద్యార్థుల సంఖ్య పరిమితినీ, యోగ్యతా ప్రావీణ్యతలనూ, ఆంగ్లేతర భాషల్లో నేర్చుకున్న దేశాల అనుభవాన్నీ, ఇంగ్లీషు నేర్చుకున్న వాళ్ళకు దక్కుతున్న ఉద్యోగాల పరిమిత శాతాన్నీ వారు గుర్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పరిపాలనా పరిధిలోని ఉద్యోగాలు, పదోన్నతులు, ప్రాంతీయ భాషల ద్వారా విద్యనభ్యసించిన వారికే ప్రత్యేకించాలి. అలాగే ఉన్నత విద్యా అవకాశాలు కూడా. వీటికొరకు ఆయా ప్రాంతీయ భాషలలోనే లిఖిత పరీక్షలు, మౌలిక పరీక్షలు నిర్వహించాలి అని సూచించారు.

డా॥ కొండలరావు పౌర పరిపాలనా శాస్త్ర పరిశోధకులు, అధ్యాపకులు, విద్యారంగంలోనూ, పాలనారంగంలోనూ విశేషమైన అనుభవం వున్నవారు. తెలుగు అకాడమీ సంచాలకులుగా చురుకుగా వ్యవహరించినవారు. ఆయన విద్యాసంస్థల వ్యవస్థాపకులు, సాహిత్య కారుడూ, అనువాదకుడు. నాలుగు దశాబ్దాలకు పైగా తెలుగుభాషా సాహిత్యాల ధోరణులను మనసుకు పట్టించుకున్నవారు. మన భాషా విధానాన్ని ఏమాత్రం పట్టించుకోని పాలనా పద్ధతులను చూసి వ్యథ చెందుతున్నవారు. ఆయన తెలుగు ఒడి భాషా ప్రేమికుడు. బడిభాష బోధనాభాషగా, పాలనాభాషగా సమగ్రంగా రూపొందాలనీ ఆలోచనాపరుడు. భాషలతత్వాన్ని అవగతం చేసుకున్న సామాజిక శాస్త్ర పరిశోధకుడు. ఈ వ్యాసాలను ఆయన ప్రచురించటం తెలుగు భాషాభిమానులందరు ఆహ్వానించదగిన విషయం.

ఈ వ్యాసాలు అన్నీ చదివిన తర్వాత మన సభల్లో, మన ఉపన్యాసాల్లో, మన సదస్సుల్లో, మన గోష్ఠుల్లో తెలుగు అభివ్యక్తికి పెద్దపీట వేసే అవకాశాలు మరింతగా మెరుగుపడతాయని ఆశించవచ్చు. ఈ మరింత మెరుగు పడడానికి మన విద్యా సంస్థల్లోని వసతులు, వనరులు,

సౌకర్యాలు, నాణ్యమైన బోధనా విధానం సహకరిస్తే మరింత మంచింది. తెలుగు సాహిత్యాన్ని పట్టించుకున్నంత గట్టిగా సృజనాత్మకేతర రంగాలలో వాడీ (పాలన, బోధన, పరిశోధన, పత్రికలు, రేడియో, టెలివిజన్, సినిమా, ఇంటర్నెట్ వగైరా) తెలుగు భాషను కూడా పట్టించుకుంటే తెలుగు భాషావికాసానికి మంచిరోజులు వస్తాయి. లేదంటే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే!

# విషయసూచిక

ఒక భాష బోధనా భాష కాకుండా పరిపాలనా భాష కాగలదా ? .................................... 8

భాష – భావం – సహజత – సంస్కారం.................................................................. 17

భాషకూ, సాహిత్యానికీ బోధకులు, సాధకులే కాదు ప్రబోధకులు, ప్రచారకులూ కావాలి ........... 24

భావ భాష – ప్రభావ భాష ................................................................................ 27

వాడుక భాష – సాంస్కృతిక భాష – సంస్కార భాష – సాంకేతిక భాష.......................... 30
(సాహిత్యం, సంస్కృతి, సంస్కారం)

ఆంగ్ల భషే మోజు ఇరౌకన్నాళ్ళు? ......................................................................... 35

మామూలు పదాలు ప్రామాణికం (***standardise***) చేయడం సరికాదు.......................... 38

తెలుగు పరిపాలనా భాష పరిరక్షణకు కొన్ని సూచనలు ............................................ 42

భాషా సాహిత్యాలు – అభివ్యక్తి కౌశలాలు ............................................................ 46

మన తెలుగును కాపాడుకోవడం ఎలా? ................................................................. 51

"సక్సెస్" స్కీం ఒకటయితే చేస్తోన్నది మరొకటి! ........................................................ 55

ఎన్ని భాషలెక్కువ నేర్చుకుంటే అన్ని అవకాశాలు, ఆదాయాలు, గౌరవాలెక్కువ..................... 61

తెలుగు ఉర్దూ కన్నా తీసిపోయిందా?................................................................... 64

మన తెలుగు భాషను కాపాడుకొనుటకు ఒక ప్రతిపాదన ........................................... 68

"పరాక్! బహు పరాక్!" ..................................................................................... 72

ఇది పచ్చి మోసం! పచ్చి దగా ........................................................................... 74

తెలుగును కాపాడుకోవడానికి మరొక సూచన........................................................... 80

భాష ఒక బరువైతే మాధ్యమం పది బరువులు ........................................................ 84

బడి భాషలాగే గుడి భాష కూడా ఇంగ్లీషేనా ఇకముందు? ........................................... 86

దాస్యం శరణం గచ్ఛామి! – హాస్యం శరణం గచ్ఛామి!................................................... 89

అనుకున్నంత పని అయింది! ............................................................................... 93

పక్కింటమ్మతో మాట్లాడుతుంటే అమ్మ జ్ఞాపకమొస్తుంది అడుగడుగునా నాకు ...................... 96

ఏ ఇంగ్లీష్? ...................................................................................................... 98

తెలుగు మాధ్యమం ........................................................ 99
తెలుగు – తెలుగు పరిభాష ........................................................ 105
భాషా బోధన ........................................................ 107
పత్రిక భాష – పుస్తక భాష........................................................ 109
తెలుగు – తెలుగుదనం........................................................ 111
తెలుగు అనువాదం ........................................................ 113
భాష–పరిభాష–పరిజ్ఞానం ........................................................ 115
భాష–భావం–సహజత–సంస్కారం ........................................................ 119
నిర్వచన భాష ........................................................ 128

# ఒక భాష బోధనా భాష కాకుండా పరిపాలనా భాష కాగలదా ?

ఏ భాషైనా రెండు విధాలైనది ఉంటుంది. ఒకటి వాడుక లాంటిది. అంటే, అన్ని చోట్లా , అందరూ తరచుగా దైనందిన మామూలు అవసరాలకు వాడే భాష. రెండవది, విషయపరమైన, విద్యాపరమైన, వృత్తిపరమైన పరిభాష.

ఒక భాషను పరిపాలనా భాషగా అమలు చేయాలంటే, అది మామూలు భాషకు, పరిభాషకు రెండింటికి అనువైనది కావలసి ఉంటుంది. ఎందుకంటే పరిపాలన అన్ని రంగాలకు, వృత్తులకు, విషయాలకు, పనులకు చెందింది అవుతుంది కనుక. అంటే పరిపాలనా భాష, మన మామూలు భాషలాంటి వట్టి ఇష్టాగోష్టికి, మాటామంచికి, పిచ్చాపాటికి చెందింది కాక కొంతవరకు పరిభాషకు చెందింద్దై కూడా వుండాలి. ఆ భాష ఉభయం కావాలంటే ఏం చేయాలో ఇపుడు చూద్దాం.

మామూలు భాష చాలా వరకు మనం మన దైనందిన జీవితాల్లో అనేకానేక సమయాల్లో, సందర్భాల్లో, సులభంగా, సునాయాసంగా అనేకానేక సంఘ సంపర్కాల ద్వారా నేర్చుకుంటాం. ఈ భాష అనుభవం వలన ఎక్కువ అధ్యయనం వలన తక్కువ నేర్చుకుంటాం. విద్యావంతులు, విద్యాధికులు కాని వారు కూడా ఈ భాష మాట్లాడతారు. పరిభాష అలాంటిది కాదు. అది చాలా వరకు విద్యల ద్వారా, విద్యాలయాల ద్వారా, అధ్యయనాల ద్వారా నేర్చుకోవలసిన భాష. ఎందుకంటే ఆ భాష అనేకానేక వృత్తులకు, శాస్త్ర, సాంకేతిక, వ్యావహారిక, వ్యావసాయిక రంగాలకు చెందిన భాష గనుక. అలాంటి భాష అనేకానేక విద్యల్లోనే లభిస్తుంది. దానిని వివిధ పుస్తకాల, బోధనల, చర్చల, గోష్టుల, సదస్సుల, సమావేశాల, సంభాషణల, పరిశోధనల ద్వారానే నేర్చుకోవలసివస్తుంది.

మరి అలాంటప్పుడు ఒక భాష భోధనా భాష కాకుండా, తద్వారా కొంత వాడుక భాష, కొంత పరిభాష కాకుండా అది అన్ని అవసరాలకు, ఉపయోగాలకు, రంగాలకు చెందిన పరిపాలనా భాష ఎలా కాగలుగుతుంది? ఆ భాష వాడుకభాషతో పాటు పరిభాష కూడా కావాలంటే దానిని తప్పనిసరిగా వివిధ విద్యలద్వారా, విద్యాలయాల ద్వారానే నేర్చుకోవాలి గదా మరి ? అది అలా రాబట్టుకోవాలంటే ఏ భాషలోనైతే పరిపాలన సాగుతుందో ఆ భాషలోనే విద్య జరగాలి గదా మరి? పరిపాలనా భాష తెలుగులో, బోధనా భాష ఇంగ్లీషులో జరిగితే అది ఎలా సాధ్యమవుతుంది ?

పరిపాలనా భాషకు, బోధనా భాషకు ఆదాన ప్రదానాల సంబంధముంటుంది, ఉండాలి. అవి ఒక దానిపై ఒకటి ఆధారపడి ఉంటాయి, ఉండాలి. అందువలన ఒక భాష పరిపాలనా భాష కాకుండా బోధనా భాష కాదు, కాజాలదు, బోధనా భాష కాకుండా పరిపాలనా భాష కాదు, కాజాలదు. ఒక భాష భోధనా భాష కాకుండా పరిపాలనా భాషే అయితే అది సక్రమంగా ఎందుకు సాగదో పైన పేర్కొన్న వివరాల ద్వారా చూచాం. ఒక భాష భోధనా భాష మాత్రమే అయి పరిపాలనా భాష కాకపోతే అది ఎందుకు అభివృద్ధి చెందదో ఇపుడు చూద్దాం.

భాష యొక్క అభివృద్ధి దాని ఉపయోగాన్ని బట్టి ఉంటుంది. ఎన్ని ఉపయోగాలు ఎక్కువైతే అంత భాషాభివృద్ధి ఎక్కువవుతుంది. ఎన్ని ఉపయోగాలు తక్కువైతే అంత తక్కువ. ఒక భాష అన్ని

రంగాలకు, అన్ని వృత్తులకు, పనులకు, వ్యవహారాలకు, వ్యవస్థలకు ఉపయోగకరమయింది కావాలంటే, అది బోధనా భాషతో పాటు పరిపాలనా భాష కూడా అయితే తప్ప కుదరదు. ఎందుకంటే ఒక భాష పరిపాలనా భాష అయితేనే దానిని అందరు శ్రద్ధా ఆసక్తులతో నేర్చుకుంటారు, వాడుతారు. పరిమితమైన అవసరాలకు చెందిన భాషను పరిమితంగానే నేర్చుకుంటారు. ఒక భాష అన్ని అవసరాలకు పనికొచ్చేది కాక కొన్ని అవసరాలకు మాత్రమే పనికొచ్చేదైతే ఆ భాష అశ్రద్ధకు గురై కొన్నాళ్ళకు అడుగంటుతుంది. అన్ని అవసరాల కొరకు నేర్చుకునే భాష దానికడ్డమొస్తుంది, దానిని దెబ్బతీస్తుంది. అది సహజం. ఇప్పుడు ఇంగ్లీషు ద్వారా తెలుగుకు ఇదే జరుగుతోంది, ఈ ప్రమాదమే వాటిల్లుతోంది.

ఇపుడు తెలుగు భాష సమస్త అవసరాలకు వాడబడడం లేదు. ఉన్నతావసరాలకు, పరిభాషాపరమైన అనేకానేక అవసరాలకు, ఇంగ్లీషు భాషే వాడబడుతోంది. దానికి కారణం, తెలుగు భోధనా భాష కానందున, దానివలన అవసరమైనంత పరిభాషా పదజాలం పరిపాలనా అవసరాలకు తెలుగులో లభ్యం కానందున. ఇది పెళ్ళయితే కాని పిచ్చి కుదరదు, పిచ్చి కుదిరితే కాని పెళ్ళికాదనే లాంటిది.

పరిపాలనా భాషగా తెలుగును సమగ్రంగా వాడందే తెలుగు భాషకు బోధనా భాషగా గిరాకీ పెరగదు, బోధనా భాష తెలుగు కాందే దానిని పరిపాలనా భాషగా సమగ్రంగా వాడుటకు వీలు పడదు. కనుక తెలుగు పరిపాలనా భాషగా, సమృద్ధిగా అభివృద్ధి చెందాలంటే, అది బోధనా భాష కావడం తప్ప మరో మార్గం లేదు. తెలుగు బోధనాభాషగా రూపొందాలంటే అది సర్వతోముఖమైన పరిపాలనా భాష కావడం తప్ప మరో మార్గం లేదు. ఈ రెండింటినీ ఆ విధంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం చాలా దీక్షతో పూనుకోవాలి. ఎందుకంటే, తెలుగు ఈ రాష్ట్రానికి పరిపాలనా భాష కావడం ఈ రాష్ట్ర ప్రజల రాజ్యాంగ పరమైన హక్కు. అలాగే తెలుగు పరిపాలనా భాష కావాలంటే, ఆ భాష బోధనా భాష కావడం కూడా ఈ రాష్ట్ర ప్రజల రాజ్యాంగ పరమైన హక్కు కనుక. ఈ రెండింటిని విడిగా విభజించలేం, ఎందుకంటే ఒక దానికి ఇంకొకదానితో సమన్వయత లేకుండా వాటిని అవసరమైన మేరకు అభివృద్ధి చేయలేం కనుక.

కొందరు "ఈ దేశంలో ఇష్ట మొచ్చినవారికి ఇష్టమొచ్చిన భాషల ద్వారా చదువుకునే హక్కు లేదా ? అది వారి జన్మహక్కు కాదా? " అని వాదించేవారిపుడీ రాష్ట్రంలో మనకు విరివిగా తటస్థిస్తారు. వచ్చే బాధంతా వారితోనే. అన్నీ తెలిసి కూడా అతి తెలివిగా మాట్లాడే అలాంటి వారే అమాయకులను పక్కదారి పట్టిస్తారు. వారి అతి తెలివి వాదాలతో ఇంగ్లీషును బోధనా మాధ్యమంగా వాడకపోతే మన వారు వెనకబడిపోతారు, మునిగిపోతారని కల్లిబుల్లి మాటలు చెబుతారు.

ఒక దేశ పౌరులకైనా, రాష్ట్ర పౌరులకైనా రెండు విధాలైన హక్కులుంటాయి. ఒకటి ప్రధానమైన హక్కు, రెండవది అప్రధానమైన హక్కు. అప్రధానమైన హక్కు ప్రధానమైన హక్కుకు అడ్డొస్తే ప్రధానమైన హక్కుకే ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుంది. ఉదాహరణకు మనం ఈ రాష్ట్రాన్ని "భాషా ప్రాతిపదిక" పై ఏర్పరచుకున్నాం. ఒక సారి అలా ఏర్పరచుకున్నపుడు మన ప్రధాన హక్కు తెలుగు పరిపాలనా భాష కావడం. తెలుగు బోధనా భాష కాకపోతే తెలుగు పరిపాలనా భాష కాజాలదు కనుక, తెలుగు భోధనా భాష కావడం కూడా ప్రధానమైన హక్కుకు చెందిన అనుబంధ

హక్కే. ఎందుకంటే, ఒకటి లేకుండా ఇంకొకటి నెరవేరదు కనుక. ఒక దానిపై ఒకటి ఆధారపడి ఉంది కనుక.

ఎపుడైతే మనం ఒక రాష్ట్రాన్ని భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పరచుకున్నామో అపుడే ఆ భాష ఈ రాష్ట్రానికి పాలనా భాషవుతుందని, తద్వారా బోధనా భాష కూడా అవుతుందని అంగీకరించాం. తెలుగును భోధనా భాషగా ప్రవేశ పెట్టకుండా, అలా దానిని తప్పని సరిగా అమలు చేయకుండా, పరిపాలనా భాషగా మాత్రమే చేపట్టడం తెలుగువారి రాజ్యాంగపరమైన, హక్కులను కాలరాసి, వాటికి కాలదోషం పట్టించడం తప్ప మరొకటి కాదు. ఇది మన భాషాభిమానానికి, రాష్ట్రాభిమానానికి, ప్రజాస్వామ్యాభిమానానికి, సామ్యవాదాభిమానానికి, ప్రజాక్షేమ సంక్షేమా భిమానానికి, సార్వత్రిక దృష్టి దృక్పథానికి విరుద్ధం, రాజ్యాంగ విరుద్ధం. ఇది భాషా రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ లక్ష్యానికి, ఉద్దేశానికి, మౌలిక సిద్ధాంతానికే విరుద్ధం.

దీని గురించి తీవ్రంగా, తీక్షణంగా, సామాజికంగా విశ్లేషించి, తగినన్ని నిధులు సమీకరించి, సరియైనవారిని లాయర్లుగా నియమించి, తెలుగును పరిపాలనా భాషగా సక్రమంగా, సమగ్రంగా, సముచితంగా అమలు చేయాలని, తెలుగును బోధనా భాషగా అన్ని విద్యారంగాల్లో, అన్ని స్థాయిల్లో, ప్రవేశ పెడితేనేగానీ అది సాధ్యంకాదని కలసికట్టుగా మనం న్యాయస్థానాలకు అప్పీలుకు వెళ్ళితే, కోర్టులు నిజంగానే కోర్టులు, జడ్జీలు నిజంగానే జడ్జీలు అయితే, సుముఖంగా తీర్పురాక తప్పదు. ఎందుకంటే ఈ అభ్యర్థనలో అంత సమర్థనీయమైన, సమంజసమైన, రాజ్యాంగపరమైన బలముంది కనుక. ఇంతకంటే సమర్థనీయమైన, సమంజసమైన ప్రజాస్వామ్యవాదం, సామాజికవాదం, సామ్యవాదం, లౌకికవాదం ఇంకొకటి ఉండదు కనుక.

అలా చేయకుండా, మనవారిలోనే కొందరు వింతవాదులు, వితండవాదులు, తెలుగు భాషద్వారా ఇపుడు జరుగుతోన్న పరిపాలన సరైనది కాదని తెలిసి కూడా, తెలుగు పరిపాలనా భాషగా బోధనా భాషగా ఇపుడు లేదా ? అని వాదిస్తారు. మరికొందరు అదంతా ఇపుడు కుదరదు, ఇంగ్లీషు పరిపాలనా భాషగా బోధనా భాషగా లేకపోతే ఈ దేశవాసులు వెనుకబడిపోతారు, అనేకానేక ఉన్నతోద్యో గావకాశాలు, విద్యావకాశాలు కోల్పోతారనివాదిస్తారు. అన్నీ తెలిసి కూడా తెలియనట్లు నటిస్తూ, అసలు విషయాలను తొక్కిపెట్టి, సామాన్యప్రజలను, ప్రక్కతోవ పట్టిస్తారు.

అలాంటివారు క్రింద ప్రశ్నలు వేసికొని సమాధానాలు చెప్పుకోవాలి.

1) ఇపుడు తెలుగును పరిపాలనా భాషగా అన్ని విధాలా, అన్ని రంగాలలో, అంతటా, అమలు చేస్తున్నారా ? చేయాలి కదా మరి ? ఎందుకు చేయడం లేదు ?

2) తెలుగును బోధనా భాషగా ప్రవేశపెట్టకుండా అలా అభివృద్ధి చేయకుండా దానిని అన్ని అవసరాలకు పరిపాలనా భాషగా అమలు చేయవచ్చా?

3) ఇంగ్లీషు భాష నిజంగానే విద్యా బోధనకు అభ్యాసానికి బాగా అనుకూలించేదయితే, నూటికి ఎనభై నుండి తొంభై శాతం విద్యార్థులు ఇరవది, ముప్ఫదేళ్ళు ఇంగ్లీషు మాధ్యమం ద్వారా చదివికూడా నాలుగు వాక్యాలు ఆంగ్లంలో ఎందుకు సక్రమంగా మాట్లాడలేకపోతున్నారు, రాయలేక పోతున్నారు?

4) ఇంగ్లీషు భాష నేర్చుకోవడం అనేకానేకులకు, ప్రత్యేకంగా బడుగువర్గాల వారికి, గ్రామాలవారికి, కర్షకకార్మిక కుటుంబీకులవారి పిల్లలకు కష్టమై, తద్వారా వారు పుస్తకాలు, పత్రికలు మున్నగునవి చదవలేక, బోధించే బోధనలు వారికి చెవికెక్కక, పట్టుమని పది ప్రశ్నలు కూడా సాహసం చేసి వేసి వారి సందేహాలు పరిష్కరించు కోలేక, అందువలన జ్ఞానార్జనలు సరియైన మేరకు పెంచుకోలేక, యోగ్యతా ప్రావీణ్యతలు సంపాదించు కోలేక, సంపాదించిన అర్హతలు చాలక, నిరుద్యోగులుగ, ఉగ్రవాదులుగ, ఉన్మాదవాదులుగ, తీవ్రవాదులుగ, టెర్రరిస్టులుగ మారిపోవడం లేదా ? హింసా, విధ్వంసాలకు, నేరాలకు, ఘోరాలకు పాల్పడడం లేదా ?

5) ఇంగ్లీషు ద్వారా మన విద్యార్థులు చదువుకోకపోతే చెడిపోతారు, వెనకబడి పోతారనడానికి, ఇంగ్లీషేతర భాషల్లో విద్యనభ్యసించే జర్మనీ, ఫ్రాన్సు, రష్యా, జపాను, చైనా, కోరియా మున్నగు అనేకానేక ఆంగ్లేతర భాషల్లో నేర్చుకునేవారు మనకన్నా వెనకబడ్డారా, పడుతున్నారా ?

6) ఇంగ్లీషు భాషద్వారా విద్యార్జన జరగకపోతే మనవారు దేశ విదేశాలలోని ఉన్నతోద్యోగాలకు కాకుండా పోతారని అనడానికి, అవన్నీ కలిపితే సగటు ఉద్యోగాలలో పదిశాతం కన్నా మించవు గదా? నూరుకోట్ల జనాభా గల ఈ దేశంలో అవన్నీ కలిపి ఒక కోటి కూడా కావు గదా ? తక్కినవాటికన్నిటికీ ఇంగ్లీషు భాష అంత ప్రధానమైనది కాదు గదా ? ఈ తక్కినవాటన్నిటికీ ఇంగ్లీషు భాషకన్నా, జ్ఞాన విజ్ఞానాలు, యోగ్యతా ప్రావీణ్యతలే ముఖ్యం గదా ? అవి ఇంగ్లీషు మాధ్యమం ద్వారా మనకు అబ్బుతున్నాయా ? అలా అబ్బనపుడు, ఇంగ్లీషు మాధ్యమం మనమెందుకు పనికొస్తున్నట్లు? అదే కావాలని మనం ఎందుకు కోరుతున్నట్లు ? కేవలం పది శాతం వారి కొరకేనా ? తక్కిన వారందరూ గంగా గోదావరి పాలయినా ఫరవాలేదా ?

ఇదంతా అనడం బాగానే ఉందికాని, ఇప్పటి తెలుగు భాషా స్థాయి అనేకానేక ఉన్నత విద్యలకు, ప్రత్యేకంగా శాస్త్రసాంకేతిక వృత్తి విద్యలకు సరిపోయేటంత లేదుగదా, మరి దానిని బోధనా భాషగా చేపట్టడం ఎలా కుదురుతుందని మరి కొందరనవచ్చు.

దీనికి, ఒకపుడు పాత హైదరాబాదు రాష్ట్రంలో ఉర్దూ భాషను పరిపాలనా భాషగా, బోధనా భాషగా పటిష్ఠం చేసికొన్నట్లు మనం తెలుగును కూడా పటిష్ఠం చేసికోవడమే మార్గం. ఈ పనిని ఇంత వరకే మనం తెలుగు అకాడమీ ద్వారా ఎంతో కొంత చేసికొన్నాం. ఇంకా అనువాదాల ద్వారా, అసలు రచనల ద్వారా ఎంతో చేసికోవచ్చు. అయినా ఏ దేశంలోనైనా, ఆ దేశానికి చెందిన పరిపాలనా భాషలో కాని, భోధనా భాషలో కాని, అవసరమయినన్ని పరిభాషా పదాలు అన్నీ ఉంటాయా ? వాటిలో ఎన్నో పదాలు వేరే దేశాలకు చెందినవి కూడా ఉంటాయి. ఎందుకంటే పరిభాషా పదాలు ఏ దేశంలోనైతే జ్ఞాన పరిజ్ఞానాలు కనుగొనబడతాయో ఆ దేశం నుండే దిగుమతి చేసికోబడతాయి. అవి వాటికి చెందిన జ్ఞాన విజ్ఞానాలతో పాటు వస్తాయి. వాటికి పర్యాయ పదాలు కనుగొన ప్రయత్నించడం అయోమయ ప్రయోగాలకు, అర్థాలకు దారితీసేదే అవుతుంది. ఎక్కడయితే ఒక సరియైన పదం మనకు తెలుగులో దొరుకుతుందో దానిని మాత్రమే తీసికొని, అది దొరకనపుడు ఏ భాషలో ఆ పదముందో దానినే ఉన్నదున్నట్లు వాడుకుంటాం, దానిలో తప్పేమీలేదు. ఇదే పని తెలుగు అకాడమీ ఎప్పటినుండో చేస్తూనే ఉంది.

ఇకపోతే ఇన్నాళ్ళయాక తెలుగు భాషను విద్యా మాధ్యమంగా తప్పనిసరిగా అన్ని విద్యారంగాల్లో, స్థాయిల్లో ప్రవేశపెట్టడం కుదురుతుందా అను ప్రశ్న మరొకటి ఉద్భవించవచ్చు. మరొకటి తెలుగు మాతృభాష కానివారు, తెలుగేతరులు, ఇంగ్లీషు భాషలోనో, లేక వారికి చెందిన మరొక భాషలోనో చదవదలుచుకున్న వారి సంగతేమిటను మరొక ప్రశ్న కూడా ఉద్భవించవచ్చు. దానికి కూడా ప్రత్యామ్నాయ మార్గా లున్నాయి.

ఉదాహరణకు, రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు పొందిన అన్ని విద్యాలయాల్లో తెలుగునే భోధనా భాషగా మాత్రమే తప్పనిసరి చేయవచ్చు. అలాంటి వాటిని రాష్ట్ర పరిపాలన క్రిందికి తేవచ్చు. తదితర మాధ్యమాల విద్యాలయాలన్నిటినీ కేంద్రీయ పరిపాలనా గుర్తింపు క్రిందికి తీసికొనిరావచ్చు. అలా చేస్తే అందరి కోర్కెలను పరిరక్షించినట్లవుతుంది. అపుడెవరికీ ఆక్షేపణ ఉండడానికి వీలుండదు. అక్కడ అందరినీ సంతృప్తి పరిచే మార్గమేర్పడుతుంది. అలాంటి నిర్ణయం, అటు కేంద్రానికి, ఇటు రాష్ట్రానికి ప్రతిష్ఠాత్మకమయింది, ప్రజారంజకమయిందవుతుంది.

అలాగే హిందీ మరియు ఇంగ్లీషు భాషలు రెండూ ఇపుడు జాతీయ భాషలుగా చలామణీలో ఉన్నాయి కనుక, హిందీ ప్రాంతీయ భాషగా ఉన్న ప్రాంతాలలో తప్ప తక్కిన ప్రాంతాలలో స్థాపించబడిన హిందీ మాధ్యమ విద్యాలయాల బాధ్యత కేంద్ర గుర్తింపులోకి తీసుకురావచ్చు. ఇంగ్లీషు కూడా హిందీతోపాటు జాతీయ భాషగా గుర్తింపు పొందుతోంది కనుక ఇంగ్లీషు మీడియం విద్యాలయాలను కూడా కేంద్ర బాధ్యత క్రిందికి తీసుకురావచ్చు. హిందీ ప్రాంతాలలో స్థాపించబడిన హిందీ మీడియం విద్యాలయాలన్నీ ఇతర ప్రాంతాలలో స్థాపించబడిన ప్రాంతీయ బోధనా భాషల విద్యాలయాలవలెనే ఆయా రాష్ట్రాల పరిపాలనా పరిధుల్లోకి తేవచ్చు.

ఈ సందర్భంగా మరొకటి కూడా తప్పనిసరవుతుంది. రాష్ట్ర పరిపాలనా పరిధిలోని ఉద్యోగాలు, పదోన్నతులు, ప్రాంతీయ భాషల ద్వారా విద్యనభ్యసించినవారికే ప్రత్యేకించాలి. అలాగే ఉన్నతవిద్యావకాశాలు కూడా. వీటి కొరకు ఆయా ప్రాంతీయ భాషలలోనే లిఖిత పరీక్షలు, మౌఖిక పరీక్షలు నిర్వహించాలి. కేంద్ర పరిపాలనా పరిధిలోని ఉద్యోగాలకు, పదోన్నతులకు యూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషన్ వారు ఇపుడు నిర్వహిస్తున్న విధంగా లిఖిత పరీక్షలు, మౌఖిక పరీక్షలు హిందీ మరియు ఇంగ్లీషు భాషలతో సహా అన్ని ప్రాంతీయ భాషలలో నిర్వహించాలి. ఆ ఉద్యోగాలను, పదోన్నతులను ఆయా ప్రాంతాల జనాభా ప్రకారం విభజిస్తే అన్ని ప్రాంతాలవారికి సమానావకాశాలు కల్పించినట్లు, అన్ని ప్రాంతాలవారి జనాభా నిష్పత్తి ప్రకారం న్యాయం చేసినట్లవుతుంది. ఏ ప్రాంతాలవారు ఏ మాధ్యమం ద్వారా విద్యనభ్యసించినా, జాతీయ భాషలుగా పరిగణించబడిన హిందీ లేక ఇంగ్లీషు ఎలాగూ అత్యున్నత విద్యాస్థాయిల వరకు అందరూ చదువుతారు కనుక, అలా నియమితులయిన పరిపాలకులు ఏ ఇబ్బందులకూ గురిగారు. వారిని వివిధ రాష్ట్రాలకు అలాట్ చేసేటపుడు ఆయా ప్రాంతీయ భాషలే వారి మాతృ భాషలైన వారిని, లేక ఆయా ప్రాంతాల భాషల్లోనే చదువుకున్నవారిని, ఆయా ప్రాంతీయ భాషల్లోనే ఉద్యోగ పరీక్షలు వ్రాసిన వారిని అలాట్ చేస్తే, వారు ప్రజలకు చాలా దగ్గరయి, ప్రజాస్వామ్య పరిపాలనకు న్యాయం చేసిన వారవుతారు. అలాంటి వారు ప్రాంతీయ అభిమానంతో పని చేస్తారు కనుక ప్రాంతీయాభివృద్ధికి కూడా ఎంతో అభిమానంతో, ఆసక్తితో కృషి చేస్తారు.

ఇకపోతే ప్రాంతీయ భాషలద్వారా విద్యా బోధన చేసే రాష్ట్రాలలో, ఇంగ్లీషు లేక హిందీ భాషలను కేవలం భాషలుగా అన్ని విద్యల్లో, విద్యాస్థాయిల్లో తప్పనిసరిగా బోధించాలి. ఆ రెండింటిలో ఏదో ఒక భాషను అధ్యయనం చేయడం తప్పనిసరి చేయాలి. వాటిల్లో ఒకదాని నుండి ఇంకొకదానిలోకి మారదలచుకుంటే మారే స్వేచ్ఛను కూడా కల్పించాలి. అంతేకాదు. వాటి బోధనా అధ్యయన పరిణామాలను కూడా పటిష్ఠం చేయాలి. వాటిలో ఉత్తీర్ణులు కావడాన్ని తప్పనిసరి చేస్తూ, ఉత్తీర్ణతకు చెందిన మార్కులు కూడా పెంచాలి. అలాగే ప్రాంతీయ భాషల్లో విద్యనభ్యసించే వారికి కొన్ని ఇంగ్లీషు పుస్తకాలు, పత్రికలు చదవడం తప్పనిసరి చేయాలి. కొన్ని కొన్ని ఉపన్యాసాలు కూడా ఇంగ్లీషులో experts తో ఇప్పించాలి. ప్రాంతీయ భాషల్లో విద్యా బోధనకు చెందిన పరీక్షా పత్రాలు, జవాబు పత్రాలు ప్రాంతీయ భాషల్లోనే ఉండాలి. కేంద్ర ప్రాంతాల పరిధిలోని ఇంగ్లీషు మరియు హిందీ భోధనా భాషలకు చెందిన విద్యాలయాల పరీక్ష పత్రాలు, జవాబు పత్రాలు హిందీ ఇంగ్లీషు భాషల్లోనే ఉండాలి. వారికి అయితే హిందీలో లేకపోతే ఇంగ్లీషులో వ్రాసే స్వేచ్ఛనివ్వాలి. ఎందుకంటే అవి రెండూ జాతీయ భాషలు కనుక. అలాంటప్పుడు త్రిభాషా సూత్రమికి అవసరముండదు.

ఈ విషయాలనన్నిటినీ మొట్ట మొదట ఆయా రాష్ట్రాల అధికార భాషా సంఘాధ్యక్షులు సమాలోచనలు చేసి వారంగీకరించిన వాటిని ఆయా రాష్ట్రాల ముఖ్య మంత్రుల దృష్టికి, కేంద్రంలో రాష్ట్రపతి, ప్రధానమంత్రి దృష్టికి, పార్లమెంటు సభ్యుల, శాసన సభ్యుల దృష్టికి తీసుకరావాలి. అంతేకాదు, వాటి గురించి పెద్ద ఎత్తున లాబీయింగ్ కూడా చేబట్టాలి. వట్టి ప్రతిపాదనలు చేసి, వినతి పత్రాలు సమర్పించి ఊర్కోగూడదు. అవసరమైతే ఒక ఉద్యమంగా చేబట్టి ప్రజలను చైతన్యపరచడం వారు వారి విధిగా, ధర్మంగా, కర్తవ్యంగా భావించాలి.

ఈ సందర్భంగా త్వరితగతిన మారుతోన్న అంతర్జాతీయ రాజకీయ పరిస్థితిని కూడా మనం అవగాహన చేసికోవలసిన అవసరముంది. టెర్రరిజం ఇపుడు అన్ని చోట్లా మామూలైపోయింది. దీనికి వేరే దేశాల నుండి వలస వచ్చిన వారే కారణమని అనేకానేక చోట్ల మాట్లాడడం కూడా జరుగుతోంది. ఇది ఇలాగే కొనసాగితే, ముున్ముందు ఒక దేశం నుండి ఇంకొక దేశానికి ఉద్యోగాల కొరకు, విద్యల కొరకు పోయే అవకాశాలు కూడా చాలా తగ్గుతాయి. అంతేకాదు ఇంతవరకే పోయిన వారిని వెడలగొట్టే అవకాశాలు కూడా లేక పోలేదు. అలాంటప్పుడు ఇంగ్లీషు వస్తేనే, ఇంగ్లీషు మాధ్యమం ద్వారా చదివితేనే బయటి దేశాల ఉద్యోగాలకు, విద్యార్జనలకు పోవచ్చునన్న భావానికి గ్రహణం పడుతుంది. మన భాషలలోనే విద్యాభ్యాసాలు చేస్తే అవకాశాలు మెరుగుపడతాయన్న భావం మొలకెత్తుతుంది. ఇది ఎంత త్వరగా మనవారు గ్రహించి తదనుగుణ్యంగా తెలుగు వైపు మరలితే అంత బాగుంటుంది. రానూ రానూ, విదేశాలలో, సెక్యూరిటీ రిస్క్ కారణంగా ఆయా దేశాలలోని విద్యావకాశాలను, ఉద్యోగావకాశాలను ఆయా దేశాలవారికే పరిమితం చేయడం కూడా జరగవచ్చునని మనకు కళ్ళారా కనబడుతూనే ఉంది. అలాంటప్పుడు ఎందుకు మనం సులభమైన తెలుగును వదిలేసి కష్టమైన ఇంగ్లీషు వెంట పడాలి? ఎందుకు సామాన్య ప్రజలకు దాని పేరట అన్యాయం చేయాలి ? ఇంత వరకు మనం వారికి చేసిన అపరాధం, అన్యాయం చాలదా? ఇంకా ఎందుకు ఆ అపరాధాన్ని, అన్యాయాన్ని కొనసాగించాలి? ఇకనైనా, మనం కళ్ళుతెరవగూడదా ? తెరవనివారి కళ్ళు తెరపించగూడదా ? పది వారికొరకు ఎనభై, తొంభైశాతం వారి అభివృద్ధికి, అడ్డుకట్ట వేయడం మానగూడదా? ఆంగ్లమాధ్యమం తప్ప తెలుగు మాధ్యమం బాగుండదని కల్లిబొల్లి

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Na+Bhasha+Vyasalu**

* * *